# హార్ముజ్ జలసంధి నిండా మందు పాతరలే

### ఏ క్షణమైనా పేలే అవకాశం.. ఇరాన్ స్కెచ్‌కి ట్రంప్ వ్యూహాలు ఔట్..




అమెరికా, ఇరాన్ - ఇజ్రాయెల్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో హార్ముజ్ జలసంధి ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఒక పెను సవాలుగా మారింది. వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన ఈ జలమార్గాన్ని సురక్షితమైన రాకపోకల కోసం ఇరాన్ తక్షణమే తెరవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ప్రపంచవ్యాప్త చమురు సరఫరాలో దాదాపు ఐదవ వంతు ఈ మార్గం గుండానే సాగుతుంది. చమురుతో పాటు ద్రవీకృత సహజ వాయువు, నిత్యావసర వస్తువుల రవాణాకు ఇది ఏకైక మార్గం కావడంతో.. ఇక్కడ ఏర్పడే స్వల్ప అంతరాయం కూడా ప్రపంచ దేశాల్లో ఇంధన సంక్షోభానికి దారితీస్తుంది. ప్రస్తుతం ఇక్కడ సుమారు 3,200 నౌకలు, 2,000 మంది నావికులు చిక్కుకుపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇరాన్ ఈ జలసంధిని తిరిగి తెరుస్తామని ప్రకటిస్తున్నప్పటికీ, ఆచరణలో అది సాధ్యం కాకపోవడానికి ప్రధాన కారణం యుద్ధ ప్రారంభ దశలో ఆ దేశం మోహరించిన నావికా మందుపాతరలు ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ బలగాలు చిన్న చిన్న పడవలను ఉపయోగించి ఈ మందుపాతరలను సముద్రంలో భారీగా అమర్చాయి. ప్రస్తుతం వాటిలో చాలావాటి ఆచూకీ తెలియకపోవడం అతిపెద్ద సమస్యగా మారింది. సముద్ర ప్రవాహాల కారణంగా ఈ మైన్లు తమ అసలు స్థానాల నుండి కొట్టుకుపోయి ఉండవచ్చని నిపుణులు భావిస్తున్నారు. గుర్తించబడని ఒక్క మందుపాతర ఉన్నా అది భారీ నౌకలను క్షణాల్లో ధ్వంసం చేయగలదు. ఈ అనిశ్చితి కారణంగానే షిప్పింగ్ కంపెనీలు తమ నౌకలను ఈ మార్గంలో పంపడానికి ధైర్యం చేయడం లేదు. సాంకేతికంగా చూస్తే సముద్రంలో మైన్లను అమర్చడం ఎంత సులభమో, వాటిని తొలగించడం అంతకంటే వంద రెట్లు కష్టం. ఈ ప్రక్రియకు అత్యాధునిక పరికరాలు, ప్రత్యేక శిక్షణ పొందిన సిబ్బంది, అపారమైన సమయం అవసరం. ప్రస్తుతం ఇరాన్ వద్ద అంతటి భారీ స్థాయి మైన్ క్లియరింగ్ సామర్థ్యం లేదు. దీనికి తోడు డ్రోన్ దాడులు, క్షిపణి దాడులు జరిగే అవకాశం ఉండటం ఈ ప్రక్రియను మరింత నెమ్మదింపజేస్తోంది. జలమార్గంలో అనిశ్చితిని సృష్టించడం ద్వారా అంతర్జాతీయంగా ఒత్తిడి పెంచవచ్చునేది ఇరాన్ ఎత్తుగడగా కనిపిస్తోంది. బెడిసి కొట్టిన ట్రంప్ వ్యూహం.. గతం కన్నా చాలా డేంజర్‌గా తయారైన ఇరాన్ పాలకులు..ఈ సారి ఏకంగా.. బెడిసి కొట్టిన ట్రంప్ వ్యూహం.. గతం కన్నా చాలా డేంజర్‌గా తయారైన ఇరాన్ పాలకులు..ఈ సారి ఏకంగా..ఈ సమస్య ఇప్పుడు దౌత్య చర్చల్లో ప్రధానాంశంగా మారింది. కాల్పుల విరమణ షరతుల్లో భాగంగా జలసంధిని "తక్షణమే, సురక్షితంగా" తెరవాలని అమెరికా పట్టుబడుతోంది. అయితే, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి ఇది సాంకేతిక పరిమితులతో కూడుకున్న వ్యవహారమని పేర్కొంటూ కాలయాపన చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇరాన్ అధికారులతో చర్చలు జరిపి సురక్షిత మార్గాన్ని పునరుద్ధరించే మార్గాలను అన్వేషించనున్నారు. మరోవైపు, ఈ సంక్షోభాన్ని ఆసరాగా చేసుకుని ఇరాన్ కొత్త ప్రతిపాదనను తెరపైకి తెచ్చింది. గుండా వెళ్లే ఓడలపై రవాణా రుసుములు వసూలు చేస్తామని, నియంత్రిత మార్గాల ద్వారానే నౌకలను అనుమతిస్తామని టెహ్రాన్ పేర్కొంది. అయితే, డొనాల్డ్ ట్రంప్ ఈ ప్రతిపాదనను నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. హార్ముజ్ జలసంధి అనేది అంతర్జాతీయ జలమార్గమని, అక్కడ టోల్ వసూలు చేయడానికి అమెరికా ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోదని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ తన ఆర్థిక ప్రయోజనాల కోసం ప్రపంచ వాణిజ్యాన్ని పణంగా పెట్టడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ పరస్పర వైరుధ్యాలు, సాంకేతిక సవాళ్ల కారణంగా హార్ముజ్ జలసంధి పూర్తిస్థాయిలో పునఃప్రారంభం కావడం ఆలస్యమవుతోంది, ఇది ప్రపంచ ఇంధన మార్కెట్లపై నిరంతర ఒత్తిడిని కలిగిస్తోంది.

# బెడిసి కొట్టిన ట్రంప్ వ్యూహం

### గతం కన్నా చాలా డేంజర్‌గా తయారైన ఇరాన్ పాలకులు..ఈ సారి ఏకంగా..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో కాల్పుల విరమణను ప్రకటించిన మరుసటి రోజే, మధ్యప్రాచ్య రాజకీయ ముఖచిత్రంలో అనూహ్యమైన మార్పులు చోటుచేసుకున్నాయి. గురువారం నాడు ఇజ్రాయెల్ రక్షణ దళాలు తమ పార్లమెంట్ (క్నెసెట్)లో నిర్వహించిన ఒక రహస్య నిఘా సమావేశంలో ఇరాన్ కొత్త నాయకత్వంపై సంచలన విశ్లేషణను అందించాయి. ఇరాన్ యొక్క ప్రస్తుత అధికార యంత్రాంగం మునుపటి కంటే చాలా కఠినమైన, తీవ్రవాద వైఖరిని అవలంబిస్తోందని ఐడీఎఫ్ హెచ్చరించింది. ముఖ్యంగా అధికారం ఇప్పుడు సంప్రదాయ మత పెద్దల నుండి కాకుండా, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ చేతుల్లోకి వెళ్లడం ప్రపంచ దేశాలను ఆందోళనకు గురిచేస్తోంది. గత రాజకీయ నాయకత్వంతో పోలిస్తే, ప్రస్తుత ఇరాన్ గార్డ్స్ సైద్ధాంతికంగా మరింత పట్టుదలతో ఉండటమే కాకుండా సైనిక దృఢత్వాన్ని ప్రదర్శిస్తున్నారని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఈ పరిణామాల వెనుక 2026 ప్రారంభంలో జరిగిన నాటకీయ సంఘటనలు ఉన్నాయి. ఫిబ్రవరి 28న జరిగిన ఆకస్మిక దాడుల్లో ఇరాన్ సర్వోన్నత నాయకుడు అయతోల్లా అలీ ఖమేనీ మరణించడం ఆ దేశ చరిత్రలో ఒక కీలక మలుపు. ఈ ఘటన తర్వాత ఇరాన్‌లో ఒక ఫలవంతమైన పాలన మార్పు వచ్చిందని అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నప్పటికీ, వాస్తవ పరిస్థితులు దానికి భిన్నంగా కనిపిస్తున్నాయి.



ఇరాన్‌పై అమెరికా చేపట్టిన సైనిక చర్యల వెనుక ప్రధాన ఉద్దేశ్యం అక్కడి పాలనను మార్చడమే అయినప్పటికీ.. అగ్ర నాయకత్వాన్ని కోల్పోయిన తర్వాత కూడా ఇరాన్ పాలకవర్గం తన పట్టును కోల్పోలేదు. పైగా మరింత మొండిగా వ్యవహరిస్తోంది. హార్ముజ్ జలసంధి వేదికగా ఇరాన్ భారీ స్కెచ్.. 500 బిలియన్ డాలర్ల రెవిన్యూ టార్గెట్.. ప్రపంచ దేశాలకు బిగ్ షాక్.. హార్ముజ్ జలసంధి వేదికగా ఇరాన్ భారీ స్కెచ్.. 500 బిలియన్ డాలర్ల రెవిన్యూ టార్గెట్.. ప్రపంచ దేశాలకు బిగ్ షాక్..మరోవైపు, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఇరాన్ ప్రజలకు నేరుగా పిలుపునిస్తూ.. ప్రస్తుతం ఉన్న ఉగ్రవాద పాలనను కూలదోయాలని కోరారు. ఇరాన్‌లోని పర్షియన్లు, కుర్దులు, అజరీలు, అహ్వాజీలు, బలూచీలు అందరూ ఏకమై తమ భవిష్యత్తు కోసం వీధుల్లోకి రావాలని ఆయన ఆకాంక్షించారు. ఇరాన్ పౌరుల బాధలు త్వరలోనే ముగుస్తాయని, ఈ చారిత్రాత్మక తరుణంలో సహాయం అందుతుందని ఆయన హామీ ఇచ్చారు. అయితే, నెతన్యాహు పిలుపు, ట్రంప్ నిర్ణయాలపై ఇజ్రాయెల్ ప్రతిపక్షాల నుండి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇరాన్‌తో కాల్పుల విరమణ అనేది ఒక చారిత్రాత్మక వైఫల్యమని.. దీనివల్ల ఇరాన్ తిరిగి పుంజుకునే అవకాశం ఉందని ప్రతిపక్ష నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్కడి ప్రజలు ఈ పిలుపును వ్యతిరేకించి అక్కడి మౌళిక సదుపాయాలకు రక్షణగా నిలబడ్డారు.. మానవహారంగా ఏర్పడి ఇరాన్ ప్రభుత్వానికి మద్ధతు తెలిపారు. ఈ బలహీన శాంతి ఒప్పందాన్ని నిలబెట్టుకోవడానికి ఈ శనివారం ఇస్లామాబాద్‌లో అమెరికా - ఇరాన్ ప్రతినిధుల మధ్య ఉన్నత స్థాయి చర్చలు జరగనున్నాయి. ఇరు దేశాల మధ్య దశాబ్దాలుగా ఉన్న విభేదాలను పరిష్కరించడం ఈ సమావేశం యొక్క ప్రధాన లక్ష్యం. ముఖ్యంగా ప్రపంచ ఇంధన రవాణాకు కీలకమైన హార్ముజ్ జలసంధి భద్రత, ఇజ్రాయెల్-హిజ్బుల్లా వివాదం మరియు ఇరాన్ యొక్క అణు కార్యక్రమం (యురేనియం సుసంపన్నత) వంటి సంక్లిష్టమైన అంశాలపై ఈ చర్చలు సాగనున్నాయి. ఇరాన్ కొత్త నాయకత్వంతో ఈ చర్చలు ఎంతవరకు సఫలమవుతాయోనన్నది ఇప్పుడు ప్రపంచం ముందున్న అతిపెద్ద ప్రశ్న. ఒకవేళ ఈ దౌత్య ప్రయత్నాలు విఫలమైతే, మధ్యప్రాచ్యం మళ్ళీ యుద్ధ జ్వాలల్లోకి వెళ్లే ప్రమాదం పొంచి ఉంది. ఇరాన్ సైన్యం యొక్క సైద్ధాంతిక దృఢత్వం, అంతర్జాతీయ ఒత్తిళ్ల మధ్య ఈ శాంతి ప్రక్రియ ఎంతవరకు నిలబడుతుందో వేచి చూడాలి.

# బంగారం ధరలు మళ్లీ పెరిగాయి

### ఈ రోజు పసిడి రేటు ఎంత వరకు ర్యాలీ చేసిందంటే



బంగారం ధరలు ఎప్పుడు ఎలా మారుతున్నాయో పసిడి ప్రియులకు అర్థం కావడం లేదు. పశ్చిమాసియాలో నెలకున్న ఉద్రిక్త పరిస్థితులు కుదుటపడుతున్నాయనే ఆశలు పెట్టుబడిదారుల్లో రేకెత్తుతున్నాయి. దీంతో వారు పసిడి మీద పెట్టుబడులను ఆచితూచి పెట్టాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయి. పసిడి ధరలు ప్రపంచ మార్కెట్లో మార్చి నెలలో భారీ పతనాన్ని నమోదు చేసిన తర్వాత ఇప్పుడు కాస్త పుంజుకుంటున్నాయి. గత వారం రోజుల నుంచి ధరలు కాస్త తగ్గుముఖం పట్టాయి. ఈ రోజు వివరాలు చూస్తే దేశీయ మార్కెట్లో బంగారం ధరలు మళ్లీ పెరిగాయిఏప్రిల్ 11, శనివారం దేశంలో బంగారం ధరలను పరిశీలిస్తే..24 క్యారట్ల గ్రాము + ధర రూ.49 పెరిగి రూ.15,284 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.45 పెరిగి రూ.14,010 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 18 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.37 పెరిగి రూ.11,463 వద్ద ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.4,900 పెరిగి రూ.15,28,400 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 22 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.4,500 పెరిగి రూ. 14,01,000 వద్ద ట్రేడ్ అవుతోంది. 18 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.3,700 పెరిగి రూ.11,46,300 వద్ద ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్ నగరంలో నేడు బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.490 పెరిగి రూ.1,52,840 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.450 పెరిగి రూ.1,40,100 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.370 పెరిగి రూ.1,14,630 గా నమోదైంది. విజయవాడ నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.490 పెరిగి రూ.1,52,840 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.450 పెరిగి రూ.1,40,100 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.370 పెరిగి రూ.1,14,630 గా నమోదైంది. చెన్నైలో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,53,820 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,41,000 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,17,600 గా నమోదైంది. బంగారం ధరలపై యూబీఎస్ సంచలన నివేదిక.. పసిడి ధరలు కుప్పకూలుతాయనే భయంతో కేంద్ర బ్యాంకులు. బంగారం ధరలపై యూబీఎస్ సంచలన నివేదిక.. పసిడి ధరలు కుప్పకూలుతాయనే భయంతో కేంద్ర బ్యాంకులు..ముంబై నగరంలో నేడు బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.490 పెరిగి రూ.1,52,840 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.450 పెరిగి రూ.1,40,100 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.370 పెరిగి రూ.1,14,630 గా నమోదైంది. ఇక ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,52,990 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,40,250 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,14,780 గా నమోదైంది. ఇక అహమ్మదాబాద్ లో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,52,890 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల +శీశ్రీఃం ధర రూ.1,40,150 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,14,680 గా నమోదైంది. మీ ఏరియాలో బంగారం ధరలు తెలుసుకోవాలనుకుంటే ఈ లింక్ మీద క్లిక్ చేసి తెలుసుకోవచ్చుబెంగళూరు నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.490 పెరిగి రూ.1,52,840 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.450 పెరిగి రూ.1,40,100 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.370 పెరిగి రూ.1,14,630 గా నమోదైంది. కలకత్తా నగరంలో ధరలను ఓ సారి పరిశీలిస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.490 పెరిగి రూ.1,52,840 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.450 పెరిగి రూ.1,40,100 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.370 పెరిగి రూ.1,14,630 గా నమోదైంది. విశాఖ నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.490 పెరిగి రూ.1,52,840 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.450 పెరిగి రూ.1,40,100 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.370 పెరిగి రూ.1,14,630 గా నమోదైంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. లేదా అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు. మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

## శాంతి చర్చల వేళ చైనాపై అమెరికా సంచలన ఆరోపణ!

అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చల వేళ అమెరికా తన నిఘా వర్గాలను ఉటంకిస్తూ చైనాపై సంచలన ఆరోపణలు చేసింది. డ్రాగన్ కంట్రీ ఇరాన్‌కు రహస్యంగా విమాన విధ్వంసక క్షిపణులను సరఫరా చేస్తోందని ఆరోపించింది. ఇస్లామాబాద్ వేదికగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ బృందం ఇరాన్‌తో చర్చలకు సిద్ధమవుతున్న సమయంలో ఈ ఆరోపణలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అమెరికా నిఘా వర్గాల ప్రకారం.. చైనా నుంచి ఇరాన్‌కు మ్యాన్‌ప్యాడ్స్ అందుతున్నాయి. భుజంపై నుంచి ప్రయోగించే ఈ క్షిపణులు తక్కువ ఎత్తులో ప్రయాణించే యుద్ధ విమానాలు, హెలికాప్టర్లను సులభంగా కూల్చివేయగలవు. అంతర్జాతీయంగా విమర్శలు రాకుండా ఉండేందుకు చైనా ఈ ఆయుధాలను నేరుగా కాకుండా మూడో దేశం ద్వారా ఇరాన్‌కు చేరవేస్తున్నట్టు సమాచారం. ప్రస్తుతం అమలులో ఉన్న కాల్పుల విరమణ సమయాన్ని ఇరాన్ తన ఆయుధ సంపత్తిని తిరిగి సమకూర్చుకోవడానికి ఉపయోగించుకుంటోందని అమెరికా అనుమానిస్తోంది. ఒకవేళ యుద్ధం మళ్లీ మొదలైతే ఈ క్షిపణులు అమెరికా విమానాలకు పెను ముప్పుగా మారతాయని ఆందోళన చెందుతోంది. ఈ నేపథ్యంలో 'మమ్మల్ని మోసం చేయాలని చూడొద్దు' అని జేడీ వాన్స్ ఇప్పటికే ఇరాన్‌ను గట్టిగా హెచ్చరించారు. అయితే, ఈ ఆరోపణలను చైనా ఖండించింది. తాము ఏ దేశానికీ ఆయుధాలు సరఫరా చేయడం లేదని, బాధ్యతాయుతమైన దేశంగా శాంతి చర్చలకే మద్దతిస్తామని వాషింగ్టన్‌లోని చైనా రాయబార కార్యాలయం స్పష్టం చేసింది. ఈ తాజా పరిణామాలతో ఇస్లామాబాద్ చర్చలపై నీలినీడలు కమ్ముకున్నాయి. చైనా తన వైఖరి మార్చుకోకపోతే, వచ్చే నెలలో జరగాల్సిన ట్రంప్-జిన్‌పింగ్ భేటీపైనా దీని ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.




# ఉద్యోగులకు గుడ్ న్యూస్

### సెలవులు వాడుకోకుంటే కంపెనీ ఏడాది చివర డబ్బులు చెల్లించాల్సిందే..




వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్-2020 ద్వారా భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త కార్మిక చట్టాలు, దేశవ్యాప్తంగా ఉద్యోగుల సెలవు విధానాల్లో, వాటిని నగదుగా మార్చుకునే పద్ధతుల్లో విప్లవాత్మక మార్పులకు నాంది పలికాయి. 2025 నవంబర్ 21 నుండి అమలులోకి వచ్చేలా రూపొందించిన ఈ నిబంధనలు, భారతదేశంలోని వివిధ రాష్ట్రాల మధ్య ఉన్న సెలవు నియమాలను ఒకే తాటిపైకి తీసుకురావడమే కాకుండా, కార్మికులకు తమ నిశ్చల సెలవు సంపదను వార్షిక ప్రాతిపదికన నగదుగా మార్చుకునే కొత్త హక్కును కల్పించాయి. గతంలో సెలవుల నగదు మార్పిడి అనేది కేవలం ఉద్యోగ విరమణ సమయంలోనో లేదా రాజీనామా చేసినప్పుడో మాత్రమే సాధ్యమయ్యేది, కానీ కొత్త చట్టం దీనిని ఒక నిరంతర ఆర్థిక ప్రయోజనంగా మార్చింది. ఈ కొత్త కోడ్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం ఏమిటంటే.. పేరుకుపోయిన సెలవులను క్రమబద్ధీకరించడం. దీని ప్రకారం, ఒక ఉద్యోగి గరిష్టంగా 30 రోజుల వరకు మాత్రమే తన ఆర్జిత సెలవులను (ఖుతీఅవఎ ాఋుజవం) తదుపరి సంవత్సరానికి బదిలీ చేసుకోవడానికి అనుమతించబడతారు. ఒకవేళ ఒక కార్మికుడి వద్ద 30 రోజుల కంటే ఎక్కువ సెలవులు పేరుకుపోతే, ఆ అదనపు సెలవులను యజమాని నగదు రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. అంటే, క్యాలెండర్ సంవత్సరం ముగిసే సమయానికి కార్మికులు తమ అదనపు సెలవులను నగదుగా మార్చుకోవాలని డిమాండ్ చేసే హక్కును చట్టబద్ధంగా పొందుతున్నారు. ఇది ఉద్యోగులకు ఏటా అదనపు ఆదాయాన్ని అందించడమే కాకుండా, సెలవులను వాడుకోకుండా వృథా చేసే పరిస్థితిని తగ్గిస్తుంది. ఇంతకుముందు ఈ సెలవు విధానాలు రాష్ట్రాల వారీగా ఉండే 'షాప్స్ & ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్', 'ఫ్యాక్టరీస్ యాక్ట్-1948' ద్వారా నియంత్రించబడేవి. దీనివల్ల కొన్ని రాష్ట్రాల్లో 45 రోజులు, మరికొన్ని చోట్ల 60 రోజుల వరకు సెలవులను దాచుకునే అవకాశం ఉండేది. ఈ వైవిధ్యం వల్ల బహుళ రాష్ట్రాల్లో కార్యాలయాలు ఉన్న కంపెనీలకు పాలసీల నిర్వహణ కష్టమయ్యేది. కొత్త చట్టం ద్వారా దేశవ్యాప్తంగా ఏకరీతిగా, ప్రతి 20 పని దినాలకు ఒక రోజు సెలవు లభించేలా, గరిష్టంగా 30 రోజుల సంచిత పరిమితి ఉండేలా ప్రామాణీకరించారు. ఇది కార్మిక రంగంలో పారదర్శకతను పెంచుతుంది. కొత్త లేబర్ కోడ్స్ ఎఫెక్ట్.. అదనపు ఖర్చులతో కార్పోరేట్ రంగం విలవిల కంపెనీలకు బిగ్ సవాల్‌అయితే, ఈ ప్రయోజనాలు అందరికీ వర్తించవు. శ్రీఖఎశీబతీ చట్టం ప్రకారం "కార్మికుడు" అనే నిర్వచనం కిందకు వచ్చే వారికే ఈ నగదు మార్పిడి హక్కులు లభిస్తాయి. ఇందులో కాంట్రాక్ట్ కార్మికులు, నిర్ణీత కాల వ్యవధి పని చేసే వారు కూడా భాగమే. కానీ, మేనేజర్ స్థాయి లేదా పరిపాలనా విభాగాల్లో ఉంటూ, నెలకు 18 వేల రూపాయల కంటే ఎక్కువ వేతనం పొందుతున్న పర్యవేక్షక ఉద్యోగులకు ఈ ప్రత్యేక హక్కులు వర్తించవు. కంపెనీలు తమ సొంత పాలసీల ప్రకారం వారికి ప్రయోజనాలు కల్పించవచ్చేమో కానీ, ఓఎస్హెచ్ కోడ్ ఇచ్చే చట్టబద్ధమైన హామీ మాత్రం వారికి ఉండదు. ఉద్యోగులకు అనుకూలమైన మరో సానుకూల అంశం ఏమిటంటే.. సెలవు నిరాకరణపై ఉన్న నిబంధన. ఒకవేళ కార్మికుడు సెలవు కోరినప్పుడు యజమాని దాన్ని తిరస్కరిస్తే, అప్పుడు ఆ సెలవులకు 30 రోజుల పరిమితి వర్తించదు. ఆ తిరస్కరించబడిన సెలవులను ఎటువంటి పరిమితి లేకుండా తదుపరి ఏళ్లలోకి తీసుకెళ్లవచ్చు మరియు వాటిని ఎప్పుడైనా నగదుగా మార్చుకోవచ్చు. దీనివల్ల యజమానులు కార్మికుల హక్కులను హరించకుండా జాగ్రత్త పడాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఈ చట్టం అమలు రాష్ట్రాల చేతుల్లో ఉంది. మెజారిటీ రాష్ట్రాలు తమ సొంత నియమాలను నోటిఫై చేసిన వెంటనే, ఈ నూతన సెలవు సంస్కృతి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చి కార్మికుల జీవన ప్రమాణాలను, ఆర్థిక భద్రతను మెరుగుపరుస్తుంది.

# హైదరాబాద్ ఎండలు, కరెంట్ కోతలు




### రియల్ ఎస్టేట్‌లో పెరిగిన డిమాండ్!

హైదరాబాద్‌లో భానుడు భగభగలాడుతున్నాడు. నగరవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతుండటంతో జనం అల్లాడిపోతున్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఏప్రిల్ 13 వరకు పలు జిల్లాలకు భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. దీనికి తోడు, షెడ్యూల్డ్ పవర్ కట్స్ నగరవాసులను మరింత ఇబ్బంది పెడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ఇల్లు కొనాలనుకునే వారు ఇప్పుడు 24 గంటల నీరు, విద్యుత్ సౌకర్యం ఉన్న ప్రాజెక్టుల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ సీజన్‌లో ఇంటి కొనుగోలుదారులకు 'నమ్మకమైన వసతులే' ఇప్పుడు టాప్ ప్రయారిటీగా మారాయి. వచ్చే వారం ఆరంభం వరకు ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయిలోనే కొనసాగే అవకాశం ఉంది. విద్యుత్ శాఖ ప్రకటించిన పవర్ కట్ షెడ్యూల్స్ అనేక నివాస ప్రాంతాలపై ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ వంటి ప్రాంతాల్లో తరచుగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతోంది. ఈ కష్టతరమైన పరిస్థితులు హోమ్ బయ్యర్లు తమ నిర్ణయాలను పునరాలోచించుకునేలా చేస్తున్నాయి. పటిష్టమైన వ్యవస్థలు, నిరంతర నీటి సరఫరా ఉన్న ప్రాపర్టీలనే వారు ఇప్పుడు కోరుకుంటున్నారు. హైదరాబాద్ ఎండలు, కరెంట్ కోతలు.. రియల్ ఎస్టేట్‌లో పెరిగిన డిమాండ్!గచ్చిబౌలి, కొండాపూర్, తెల్లాపూర్ వంటి మైక్రో మార్కెట్లలో ఎంక్వైరీలు ఒక్కసారిగా పెరిగాయి. ఇక్కడి గేటెడ్ కమ్యూనిటీల్లో ఫుల్ పవర్ బ్యాకప్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఉండటమే దీనికి ప్రధాన కారణం. ఎండల నుంచి ఉపశమనం కోసం, నిరంతర ఏసీ సౌకర్యం కోసం బయ్యర్లు ఎంత ధరైనా చెల్లించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ ట్రెండ్ అద్దె మార్కెట్‌లోనూ స్పష్టంగా కనిపిస్తోంది. హెవీ డ్యూటీ జనరేటర్ సౌకర్యం లేని పాత అపార్ట్‌మెంట్లను వదిలేసి, టెనెంట్స్ కొత్త వాటికి మారుతున్నారు. స్థానిక మార్కెట్‌పై అవగాహన కోసం నిపుణులు కొన్ని సూచనలు చేస్తున్నారు. ఇల్లు కొనేముందు సోలార్ గ్రిడ్స్ సామర్థ్యం, బ్యాకప్ జనరేటర్ల గురించి తప్పనిసరిగా ఆరా తీయాలి. అలాగే వాటర్ బోర్డు నుంచి నీటి సరఫరా ఎలా ఉందో కూడా చెక్ చేసుకోవడం ముఖ్యం. భవిష్యత్తులో ఇంటి విలువ పెరగడానికి ఈ అంశాలే కీలకం కానున్నాయి. అందుకే డెవలపర్లు కూడా తమ కొత్త ప్రాజెక్టులలో క్లైమేట్-ఫ్రెండ్లీ డిజైన్లకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఫీచర్ సాధారణ ఫ్లాట్లుగేటెడ్ కమ్యూనిటీలుపవర్ బ్యాకప్పాక్షికంగా లేదా అస్సలు ఉండదు100% బ్యాకప్ సౌకర్యంనీటి సరఫరాట్యాంకర్లపై ఆధారపడాలిడైరెక్ట్ పైప్‌లైన్‌కూలింగ్ ఖర్చువినియోగదారులకు భారంతక్కువ మరియు పొదుపుగాప్రస్తుత వాతావరణ పరిస్థితులు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ముఖచిత్రాన్ని మారుస్తున్నాయి. కొత్త ఇల్లు వెతికే కుటుంబాలకు ఇప్పుడు 'నమ్మకమైన వసతులే' ప్రాథమిక అంశంగా మారాయి. అందుకే అమ్మకందారులు కూడా ఎనర్జీ ఎఫిషియన్సీ, వాటర్ హార్వెస్టింగ్ వంటి ఫీచర్లను హైలైట్ చేస్తూ బయ్యర్లను ఆకర్షిస్తున్నారు. ఎండలు పెరుగుతున్న కొద్దీ, ఈ వసతులే హైదరాబాద్‌లో ఆస్తి విలువను నిర్ణయించనున్నాయి. ఇప్పుడు ఇల్లు ఎంచుకోవడం అంటే కేవలం ఆఫీసు దూరం మాత్రమే కాదు, సౌకర్యాలు కూడా!

